నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | ఫిబ్రవరి 07, 2024 | www.navatelangana.com

మహబూబ్ నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని మంగళవారం జిల్లా కేంద్రం లోని మెట్టుగడ్డ చర్చిలో ఎన్నుకున్నారు. చీఫ్ ప్యాట్రన్ గా రెవరెండ్ ఎస్.వరప్రసాద్, చైర్మన్ గా రెవ.ఎస్. యేసుపాదం, వైస్ చైర్మన్ గా రెవ.కేపీ.ఎబ్రాం, ప్రధాన కార్యదర్శిగా రెవ. ఎంఆర్. సుందర్ పౌల్, సహాయ కార్యదర్శిగా విద్యాసాగర్, కోశాధికారి రెవ. బీఎస్. పరంజ్యోతి, సహాయ కోశాధికారిగా జె.ప్రకాశ్ లను ఎన్నుకున్నారు. అదే విధంగా సలహాదారులుగా అల్లం మర్రెడ్డి, పీఏ. దేవదాస్, జయపాల్, నోముల యోహాన్, డానియల్ సుధీర్, రాజారత్నం, ఈసీ మెంబర్లుగా శ్యాం కమలాకర్, అనిల్ కుమార్, తిమోతిరాజ్, బాల్ రాజు, నాగరాజులను ఎన్నుకున్నారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మహిళల ఆత్మ రక్షణ కోసమే కరాటే



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సల్లోని పల్లి గ్రామంలో కరాటే పై ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధులత శాలిని ఉపాధ్యాయ బృందం జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఫోటో కం మరియు తెలంగాణ రాష్ట్ర పాఠశాలల క్రీడల కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు శిక్షణ పొందడం జరిగిందన్నారు. మహిళా విద్యార్థులు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకునే అవకాశం ఎంతైనా ఉందని అన్నారు అందుకు ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు 18 మందికి సర్టిఫికెట్స్ ఎల్లో బెల్టులు అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కోయిల్ సాగర్ ఆయకట్టుకు నీరు ఇవ్వాలి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద రబీ సీజన్లో సాగు చేస్తున్న రైతులకు నీళ్ల ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యేలతో కలిసి మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాదులోని సచివాలయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి వివిధ అంశాలపై చర్చించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్దిరెడ్డి తో సమావేశమయ్యారు. సందర్భంగా వారు మంత్రితో జూరాల ప్రాజెక్టు నుంచి 0.75 టీఎంసీ నీటిని లిఫ్ట్ చేసి కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులకు రబీ సీజన్ అందించాలని మంత్రి ని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి సానుకూలంగా స్పందించారని తెలిపారు.గతంలో 2005 -06 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం జల యజ్ఞంలో భాగంగా కోయిల్ సాగర్ కు నీరందించే కాలువల పనులు నిలిచిపోవడం, బిఆర్ఎస్ పాలకులు పట్టించుకోకపోవడం వల్ల సుమారు 20వేల ఆయకట్టుకు నీరందడం లేదని, కేవలం 147 కోట్ల నిధులు మంజూరు చేస్తే నిలిచిపోయిన పనులను ప్రారంభించి, అదనంగా 20వేల ఎకరాలకు ఆయకట్టుకు నీరంధించవచ్చని ఎమ్మెల్యే గారు మంత్రి గారికి వివరించగా, వారు వెంటనే స్పందించి, కచ్చితంగా ఇట్టి పనులను పూర్తి చేయాల్సిందే అని అధికారులు ఆదేశించడం జరిగిందన్నారు.

నారీ శక్తి వందన్ ను విజయవంతం చేయాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజా రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పార్లమెంట్ ప్రవాస్ యోజన లో భాగంగా చేపట్టిన నారీ శక్తి వందన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జి పద్మజ రెడ్డి మహిళా మోర్చా కార్యకర్తలకు సూచించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నారీ శక్తి వందన్ కార్యశాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను మహిళలకు తెలియచేయాలి అన్నారు . 45 లక్షల మహిళా సంఘాల సభ్యులకు ప్రతి గ్రామంలో మహిళ సంఘాలు, వివిధ సంఘాల మహిళలతో కలిసి నరేంద్ర మోడీ మహిళల కోసం చేపట్టిన కార్యక్రమాలను తెలియపరచాలని సూచించారు.ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం, వీధి వ్యాపారులకు ముద్ర రుణాలు ,బేటి బచావో..బేటి పడావో ,సుకన్య సమృద్ధి యోజన ,మహిళా సమాఖ్యలకు తక్కువ వడ్డీకే రుణాలు ఇచ్చి ప్రోత్సహించడం లాంటి అనేక సంక్షేమ పథకాలను గత పది సంవత్సరాలుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేనమ్మ నారాయణపేట మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీ రెడ్డి, నిరంజన్ ,యాదమ్మ నిరంజనమ్మ, బాలేశ్వరమ్మ, అంజమ్మ ,లలితా, ప్రసన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన మన్నె జీవన్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ డైరెక్టర్ ఫార్మా కంపెనీల అధినేత మన్నే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అఖిల భారత కార్యదర్శి వేణుగోపాల్ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన రాకతో పార్టీ మరింత బలపడుతుందని పార్టీ కార్యకర్తలు ఉత్తేజతో పని చేస్తారని అందరూ ఆశిస్తున్నారు. ఆయన వెంట సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి, మహబూబ్నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు ఎన్టి వెంకటేష్ మీడియా సెల్ కన్వీనర్ సి జే బెనహర్ తదితరులు ఉన్నారు.

ఆగిన జలధార

- జూరాల చివరి ఆయకట్టు వరి పూర్తిగా నష్టం
- శ్రీశైలంది అదే పరిస్థితి
- లక్ష ఎకరాలలో ఎండిన పంటలు
- మరో లక్షకు పైగా పాక్షికంగా దిగుబడి

జూరాల చివరి ఆయకట్టు పరిధిలోని చిన్నంబావి మండల పరిధిలో 30 వేల ఎకరాల వరిసాగు నీరు రాక ఎండిపోవడంతో పంటనంతా పశువులకు వదలిపెట్టారు. చిన్నంబావి,పెంట్లవెల్లి పెబ్బేరు మండలాల పరిధిలోని 50 గ్రామాలలో ఎండిన పంట పొలాలు దర్శన మిస్తున్నాయి. ఇక నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి, బిజనపల్లి, తాడూరు, యాదిరెడ్డిపల్లి, గుంతకోడూరు మండలా పరిధిలో వేలాది ఎకరాలు పంటలు ఎండిపోయాయి. భారీ ప్రాజెక్టులయిన కెఎల్ఐ, బీమా, సంగంబండ, కోయిల్‌సాగర్ ద్వారా కాల్వలకు ఏప్రిల్ దాక సాగునీరు అందేది. ఇప్పుడు డిసెంబర్ మొదటి వారంలోనే కాల్వలు, రిజర్వాయర్లు ఎండి పంట పొలాలకు సాగునీరు నిలిచిపోయంది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జిల్లాలో సాధరణంగా 23 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. ప్రతి ఏటా ఖరీఫ్‌లో 22,74,693 సాగు భూమికి గాను 20 లక్షల ఎకరాలలో పంటలు సాగు చేస్తారు. రబీలో అయితే 8 లక్షల ఎకరాలలో మిర్చి, వేరుశనగ, ఆముదు, మొక్క జొన్న వంటి పంటలు సాగు చేస్తారు. ఈసారి ఖరీఫ్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక చెరువులు ఎండి పోయాయి. దీంతో రబీ పంటలపై తీవ్ర ప్రభావం పడింది. జూరాలకు ఈసారి ఎక్కువ రోజులు వరదలు రాలేదు. జూరాల కింద ఉన్న ప్రధాన తాగునీటి వనరు అయిన రామన్‌పాడుకు సైతం పూర్తి స్థాయిలో నీరు వదల లేదు. అయితే ప్రాజెక్టు కింద సాగునీటి ఆయకట్టు సైతం ఉంది.జూరాల కింద ప్రతి ఏటా రబీలో 40 వేల ఎకరాల వరిని సాగు చేసేవారు. ఈసారి 10 వేల ఎకరాలకు మించి సాగు చేయలేదు. చేసిన పంటలు సైతం వరి మొక్క జొన్న పంటలు ఎండిపోతున్నాయి. ఇక కెఎల్ఐ ద్వారా కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, వనపర్తి నియోజకవర్గాల పరిధిలో సుమారు వరి, మొక్క, మిర్చి, వేరుశనగ వంటి పంటలు లక్ష ఎకరాలకు పైగా సాగయ్యేది.ఈసారి 25 వేల ఎకరాలకు మించి సాగు కాలేదు. ఇక దుందుబీ నది సమీప ప్రాంతంలో 70 వేల ఎకరాల వరి, మిర్చి పంటలు సాగయ్యేది. ఈసారి 15 వేల ఎకరాలకు మించి సాగు చేయలేదు. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఉండే సాగు భూములు బీళ్లుగా మారాయి. ఎటువంటి సాగు వనరులు లేని ఈ రెండు జిల్లాల్లో రబీ సాగు కనిష్ట స్థాయికి పడిపోయింది.



రిజర్వాయర్లు చెరువులు వెలవెల

ఈసారి ఉమ్మడి జిల్లాలో కరువు ఛాయలు కమ్ముకున్నాయి. ఆహార పంటలే కాదు వాణిజ్య పంటలు సైతం సాగు సాగు కాలేదు. ముఖ్యంగా శ్రీశైలం, జూరాల రిజర్వాయర్లు వెలవెల బోతున్నాయి. గతం కంటే ఈసారి నీటి పరిణామం చాలా తక్కువగా ఉంది. గత ఏడాది ఈ మంగళవారానికి 1045 అడుగులు కాగా 9.66 క్యూసెక్కుల నీటి నిల్వ ఉంది. 345 అడుగులు ఉండగా నాలుగు టీఎంసీల నీరు మాత్రమే ఉంది. శ్రీశైలంలో గతేడాది 885 అడుగులు ఉండగా ఈసారి 301 అడుగులకు నీటిమట్టం పడిపోయింది. 58 టిఎంసీల నీటి నిల్వ ఉంది. జిల్లాలో ఉన్న రెండు ప్రధాన నీటి వనరులు పడిపోవడంతో కాల్వలు ఎండి పోయాయి. పంటలు మాడిపోతున్నాయి. ఇక రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో పంటలపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతులను ఆదుకోవాలి

కెఎల్ఐ నుండి కాల్వలు రాక రెండు నెలలయ్యింది. కాల్వలు నమ్ముకొని సాగు చేసిన పంటపొలాలు ఎండిపోతున్నాయి. వరి, మొక్క, వేరుశనగ, మిర్చి పంటలు పూర్తిగా ఎండి పోయాయి. ఖరీఫ్‌లో జరిగిన నష్టం రబీలో నైనా తీరడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం జరిగిన నష్టాన్ని పూడ్చడానికి పంట నష్టపరిహారం చెల్లించాలి.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం



- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసు నమోదు చేయాలి
- నీ స్థాయి తగ్గా ఉండాలి
- మహబూబ్‌నగర్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్

జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పైన బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.కేసీఆర్ గడిలో బానిస బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డి గారి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు చేయడం సరికాదని మహబూబ్‌నగర్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి హెచ్చరిస్తూ ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శంకరయ్య, వెంకట్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోస్గి మల్లేష్, మండల అధ్యక్షులు కావలి రాజేష్, బుగ్గయ్య, రమేష్, దస్ రాజ్, రమేష్, గాంధీ చెన్నయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మిడ్జిల్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ బలుపు మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ దిష్టిబొమ్మ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న నాయ కులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు గౌస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సాయిలు, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఉస్మాన్, బీరయ్య, బీర్ల మల్లయ్య, జాంగిర్, కృష్ణ యాదవ్, నరసింహ గుప్తా, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు శ్రీశైలం, అశోక్ ,హరి గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

హన్వాడ : తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై కానుగుల వెంకటేష్ గారికి కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ సీనియర్ నాయకులు యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ వేముల కృష్ణయ్య ,మైనార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నవనీ,బొక్కి రాములు లింగం నాయక్ రామచంద్రనాయక్ వెంకటేష్ శీను వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కూడలి ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిపై అనుచిత వాక్యాలు చేయడం సమంజసం కాదని నీ స్థాయి తగ్గా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులుతదితరులు పాల్గొన్నారు.



గల్లీకో బెల్ట్ దుకాణం

- ఎమ్మార్పీ ధర కంటే అదనంగా బాదుడు
- అధిక ధరలతో మద్యం ప్రియుల జేబులు ఖాళీ
- మండలంలోని 100 పైగా బెల్ట్ షాపులు
- జాడ లేని అధికారుల తనిఖీలు



గ్రామాలు, తాండలలో పుట్టగొడుగుల బెల్ట్ షాపులో వెలుస్తున్నాయి... నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు..

నవ తెలంగాణ - మహమ్మదాబాద్

మండల కేంద్రంతో పాటు గ్రామాలలో గల్లీకో బెల్టు షాప్ ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. అయినా కూడా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మాకు ఏమి సంబంధం లేనట్టుగా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణ వల్ల రిటైల్ మద్యం షాపులు వ్యాపారులకు అడ్డగోలుగా లాభాలు వస్తున్నాయి. పల్లెల్లో బెల్ట్ షాపులు దంత జోరుగా సాగుతుంది పల్లెల్లో మా ఆరుమూల గ్రామంలో రాత్రి బవులు మత్తులో జోగుతున్నాయి. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధిపాలవుతున్నాయి.. బెల్ట్ షాప్ నిర్వాహకులు క్వాటర్ పై 30/రూ.లు హాఫ్ పై 50/రూ.లు ఫుల్ పై 80/రూ.లు బీర్ పై 40 రూ.లు అదనంగా వసూలు చేస్తున్నారు... ప్రతి ఒక్క గ్రామంలో వీధి వీధికి బెల్ట్ షాపులు వెలవటంతో అంతర్యమేమిటో అర్థంకాని పరిస్థితి ఉన్నది. మండలం మొత్తం 22 గ్రామ పంచాయతీలు ఉండగా మొత్తం గ్రామపంచాయతీలో సుమారు100 పైగా బెల్ట్ షాపులు నిర్వాహకులు బెల్ట్ షాపులు నడుపుతున్నారు. మండల కేంద్రాల్లో రాత్రి సమయంలో మద్యం దొరకదు కానీ గ్రామాలలో ఏ మధ్య రాత్రి అయినా బెల్ట్ షాప్ తలుపు తట్టిన చాలు(ఏటీఎం)లగా కావలసిన మద్యం ప్రత్యక్షమవుతుంది. ధర ఎంతైనా పర్వాలేదు అన్నట్లుగా మద్యం ప్రియులు వ్యవహారం ఉంది.

- పేరుకు కిరాణం అమ్మేది మద్యం

మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కువమంది పేరు కిరాణా దుకాణాలను నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జ్ పెట్టుకొని మరీ మద్యం విక్రయిస్తున్నారు. కిరాణం దుకాణం దగ్గర మద్యం సేవించి ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు కారణంగా మద్యం ఏరులై పారుతుంది. పచ్చని సంసారంలో మద్యం విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతుంది. దీంతో పొద్దంతా పనిచేసే సంపాదించిన సొమ్మును మద్యానికి వేచిస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో భార్యాభర్తల గొడవలు పడి మద్యం మత్తులో క్షణికావేశం లో ఏమి జరిగింది అనే తెలుసుకునే లోపు కుటుంబాల్లో ఉన్న వ్యక్తులు అనాధలుగా మారిపోతున్నారు...

- పెడదారి పడుతున్న యువత...

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహణతో ప్రధానంగా యువత పెడదారిలో ప్రయాణిస్తుంది. ఎంత విలువైన తమ భవిష్యత్తు అబాసుపాలు చేసుకుంటున్నారు. గ్రామాలు రాత్రి మద్యం అమ్మకాలు చేయడం వల్ల యువత మధ్యమధ్యలో ఏం చేస్తున్నారు అర్థం కాకుండా అయిపోయింది. కొన్ని సందర్భంలో తమ విలువైన ప్రాణాలు కూడా యువత పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి.

- పట్టించుకోని అధికారులు

గ్రామాల్లో మధ్యమ అమ్మకాలు సిండికేట్ గా మారడంతో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. కిరాణం షాపులు, హోటల్లు బెల్ట్ షాపులు గా తయారవుతున్నాయి. మద్యం షాపులు రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికీ గ్రామాల్లో రోడ్డు పక్కన దర్జాగా మద్యం విక్రయిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి... ఇకనైనా ఎక్సైజ్ శాఖ తో పాటు పోలీస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గ్రామాలలో,తాండలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను సీజ్ చేయాలని తాండలలో, గ్రామాలలో ప్రజలు యువత మద్యానికి బానిస కాకుండా కఠినమైన ఆంక్షలు విధించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

- బెల్ట్ షాపులను వ్యాపారంగా మలుచుకున్న వైన్స్ షాపుల యాజమాన్యాలు

బెల్ట్ షాపులను వ్యాపారంగా మలుచుకుని వైన్స్ వారు ఇష్టానుసారంగా గ్రామాలకు బెల్ట్ షాపులు వారికి మద్యం విక్రయిస్తున్నారు. మండలంలోని 2 వైన్స్ ల నుండి ప్రతిరోజు వేయిల రూపాయలు విలువ చేసే మద్యం గ్రామాలకు చేరుతుంది.వైన్స్ షాపు యజమాన్యాలకు అంతా తెలిసే బెల్ట్ షాపులకు మద్యం అందిస్తున్నారని పలువురు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.

- బెల్ట్ షాపులకు అనుమతి లేదు

బెల్ట్ షాపులకు అనుమతి లేదు నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం బెల్ట్ షాపులు నిర్వహిస్తే తహసిల్దార్ కార్యాలయంలో రెండు లక్షలకు బైండోవర్ చేస్తాం బైండవర్ ని కూడా ఉల్లంఘిస్తే బ్రీచ్ డబ్బులు ప్రభుత్వానికి కట్టాలి కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం. వైన్ షాప్ లలో బలుకుగా పెద్ద మొత్తంలో బెల్ట్ షాప్ నిర్వాహకులకు అమ్మకూడదు.దాబాలలో లిక్కర్ అమ్మిన కూర్చొని తాగిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం.

ఎక్సైజ్ సీఐ బాలకృష్ణ ,కోస్గి

- పచ్చని కాపురాలు కూలుతున్నాయి

గ్రామాలలో బెల్ట్ షాపుల వల్ల చూస్తుండగానే అనేక కుటుంబాల్లో పచ్చని కాపురాలు కూలిపోతున్నాయి. కూలి నాలి చేసుకుని పిల్లలను చదివించుకుని చాలీచాలని డబ్బులతో అనేక కుటుంబాలు గ్రామాలలో జీవిస్తుంటారు. వీధికొక్క బెల్టు షాపులు ఉండడంతో పొద్దస్థానం కూలి చేసిన డబ్బులు అన్ని బెల్ట్ షాపులకు వెళ్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బెల్ట్ షాపులను అరికడితే గ్రామాల్లో ఎన్నో కుటుంబాలు బాగుపడతాయి...

సుజాత గృహిణి, మహమ్మదాబాద్.

శ్రీనివాసరావుకి ఘన సన్మానం

నవతెలంగాణ - పెద్దమందడి



మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మండల ఎంపీ ఓ శ్రీనివాస్ రావును గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చన్న సాగర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బాల శేషు గ్రామస్తులు తిరుపతయ్య సాగర్ ఉపాధ్యాయులు సుధాకర్ అంగన్వాడి కార్యకర్త చంద్రకళ ఆశా వర్కర్లు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు పరిశీలన

నవ తెలంగాణ - ఆత్మకూరు



అమర చింత పట్టణంలోని చెరువును మక్తల్ ఎమ్మెల్యే ఒకటి శ్రీహరి సూచన మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి బీసీ చైర్మన్ నాగరాజ్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు కట్టపై పెరిగిన ముళ్ళ చెట్లను తొలగించి, కరెంటు స్తంభాలు వేసి వీధి దీపాలు ఏర్పాటుకు పరిశీలించామన్నారు. కార్యక్రమంలో అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, బీసీ సెల్ నాయకులు విష్ణు, ఎస్సీ సెల్ నాయకులు హనుమంతు నాయక్, మత్స్య సంఘం అధ్యక్షులు రవి కాంత్, తదితరులు ఉన్నారు.

ఈజీఎస్ సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలి

నవతెలంగాణ - వనపర్తి

ఈజీఎస్ సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద వనపర్తి జిల్లాలో 79 కొత్త గ్రామ పంచాయతీలలో పనులు చేయిస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోని, నెలకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా డిఆర్డిఏ పిడి నరసింహులు కు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా, నాటి ప్రభుత్వము కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు పూర్తి అవుతున్న కూడా గ్రామాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టం కింద సీనియర్ మేట్లు పనులు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం వేణుగోపాల్, ఎస్ అజయ్, జిల్లా సహాయ కార్యదర్శి వి కృష్ణయ్య, ఈజీఎస్ కొత్త జిపి ల సీనియర్ మేట్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, సిఐటియు నాయకులు బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్క సుమన్ మాటలను ఖండన



వనపర్తి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎం ఎల్ ఏ బాల్క సుమన్ మాట్లాడిన మాటలను టీపీసీసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం ఏ ఖాదర్ పాషా అన్నారు. బాల్క సుమన్ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం తన ఇంటి వద్ద ప్రెస్మీట్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాలు అధికారం లో ఉండి ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. సంస్కారం లేని బాల్క సుమన్ జిలానీ పద జాలంతో మాట్లాడితే రాజీకీయ రోజులో తరిమి తరిమి కొడుతారని ఖాదర్ పాషా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి శాంతారాం నాయక్, సహదేవుడు పాల్గొన్నారు.

పెద్దమందడి: సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లొంక హర్షవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల అంచనాలు ఏదిగి కష్టపడి సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన సీఎం రేవంత్ రెడ్డిని చూసి ఓర్వలేక పోతున్నారని, ఒక బాధ్యత కలిగిన నాయకుడిగా ఉన్న తమ సారథ్యంపై బీఆర్ఎస్ నోరు పారేసుకున్న అనుచిత వ్యాఖ్యలు చేసిన తీవ్ర పరిణామం ఎదుర్కోవల్సి వస్తుందని మండిపడ్డారు. పదేళ్లపాటు పాలనలో ఉన్న బీ ఆర్ ఎస్ పెద్ద రాష్ట్రానికి ఏమి ఒరిగిందో గులాబీ నేతలు చెప్పాలన్నారు అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసి అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారం మేద దందాలో కున్న చరిత్ర మీది కాదని నిలదీశారు. ఇవాళ కాళి ఖజానా ఇచ్చిన ఎంతో సమర్థ వంతంగా ప్రజలందరికీ న్యాయం చేయాలని సంకల్పంతో నిత్యం తమ ముఖ్యమంత్రి కష్టపడుతున్నారని ఆ విషయం తెలుసుకోలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా మూసుకున్న సభిలాయం తెలిపించిన ఘనత సీఎం కే దక్కిందన్నారు. దొరల పాలనకు చరమగీతం పాడి ప్రజా పాలన సాగిస్తున్న సీఎం గురించి ఎవరు చులకన చేసిన నోరు పారేసుకున్న భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి ఒక వ్యక్తి కాదని కోట్లాదిమంది ప్రజల ఆత్మీయుడని నాయకులు గుర్తుపెట్టుకోవాల అన్నారు. ఎవరి చరిత్ర ఏమిటో త్వరలో తెలుస్తుందని అప్పటిదాకా ఓపిక పట్టాలని బీఆర్ఎస్ నాయకులకు హితవుచేశారు.

వనపర్తి : బీఆర్ఎస్ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని శ్రీరంగాపూర్ జెడ్పిటీసీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్ హెచ్చరించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చెప్పులతోని కొట్టినా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గులాబీ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. ప్రస్టేషన్ లో ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించే నేతలను తన్ని తరిమేసే పరిస్థితి తెచ్చుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు. ఇలాంటి చిల్లర గాళ్లు గతంలో తెలంగాణను పాలించారని ప్రశ్నించారు. ఈ చిల్లరగాళ్లు మాటలను ప్రజలు పట్టించుకోవద్దని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అండ్ టీం ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. రెడ్డిగార్లే మాటల దాడా తమను అభాసుపాలు చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అనినీతిని మొత్తం బయటికి తీస్తామని హెచ్చరించారు. గులాబీ నేతలు విద్వేషం, విషం చిమ్మే పనులు చేస్తున్నారని, వాటిపై తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. కేసీఆర్, కేటీఆర్ బలుపుతోనే బీఆర్ఎస్ ను ఎన్నికల్లో ఓడించారని, ఇప్పటికైనా కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంబలాపూర్ ఎంపీటీసీ ఎలాస్తామి రంగాపూర్ గ్రామ అధ్యక్షుడు గోవింద్ రైతు కమిటీ అధ్యక్షుడు రాములు ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు సీనియర్ నాయకులు ఈశ్వరయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ సాగర్ రైతు కమిటీ గ్రామ అధ్యక్షులు బక్కయ్య శ్రీరంగాపురం నాగన్న తాటిపాముల సీనియర్ నాయకులు వెంకటయ్య యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మండల్ చంద జానంపేట యూత్ కాంగ్రెస్ ఇమ్రాన్ వెంకటాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రదీప్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి నాగన్న నెల్లూర్ గంగన్న దాసరి గోవిందు బండెల నాగన్న కృష్ణ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం ఎస్సైగా కె.శేఖర్ రెడ్డి

మదనాపురం : మదనాపురం మండల నూతన ఎస్సైగా కె.శేఖర్ రెడ్డి సోమవారం నాడు పదవి బాధ్యతలు చేపట్టారు. ఐంతవరకు నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలంలో ఎస్సైగా విధుల నిర్వహించిన శేఖర్ రెడ్డి మదనాపురంకు బదిలీపై వచ్చారు. పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరాలి

వనపర్తి : ప్రతి పేద విద్యార్థి చదువుల్లో ఉన్నత స్థాయికి చేరాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రం ఒకటవ వార్డు పరిధిలోని రాయిగడ్డకు చెందిన నాగులపల్లి కృష్ణ కుమార్తె సుప్రజ బీటెక్ పై చదువులకు ఆర్థిక సహాయం కోసం అర్జించారు. ఈ మేరకు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, ఉద్యమకారుడు మండి దేవన్న నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పందించి సుప్రజ వారి వివరాలు అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే వీ ఆర్ ఓ కేవీ నాయుడు ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని ప్రతి పేద విద్యార్థి చదువుల్లో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని తెలియజేస్తూ విద్యను మించిన ఆస్తి లేదన్నారు. నగదు దానం చేస్తే తిగ్గి పోవచ్చు కానీ విద్యా దానం చేస్తే ఎంతో మంది జీవితాలను వెలిగిస్తుందని, విద్యకు ఆర్థిక స్తోమత అడ్డు కాకూడదనే ఉద్దేశంతో బాలిక చదువులకై సహాయం అందించారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెక్ నరేష్, నాగులపల్లి రాము, మోహన్ రాజ్, ఏటీఎం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాలు కొత్త ఉత్తేజంతో సాగాలి



● రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి. జబ్బార్

నవతెలంగాణ - మదనాపురం

విద్యార్థి ఉద్యమాలు కొత్త ఉత్తేజంతో సాగాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ 2వ జిల్లా మహాసభల సందర్భంగా కొత్తకోట మండల కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మొగిలి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. విద్యార్థి ఉద్యమాలు ఒక బలమైనటువంటి ఆశయంతో ముందుకు సాగాలని, విద్యార్థి ఉద్యమ నాయకులు కాబోయే దేశ రాజకీయ నాయకులన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా విద్యార్థుల పక్షాన నిలబడి ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు. ఉద్యమంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కష్టపడి ముందుకు సాగితేనే ఒక బలమైన టువంటి నాయకుడిగా ఎదుగుతారని ఆయన అన్నారు. దేశంలో నూతన జాతీయ విద్యా విధానం, విద్యా వ్యవస్థను తిరిగి అనాగరికత లోకి నెట్టే విధంగా బీజేపీ ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు కాశా యీకరణ విద్యను ప్రోత్సహిస్తూ మతకలహాలను సృష్టించి దానికి అలవాటు మారించిన విమర్శించారు. ఇలాగే వినాశనం కొనసాగితే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు దానిని ప్రతిఘటించాలన్నారు. శాస్త్రీయ దృక్పథంతో విద్యను అలవర్చు కోవాలని, తరగతి గది బోధనే కాకుండా సమాజంలోని స్థితిగతులను రాజకీయాలు అంశాలు నేర్చుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఒక బలమైన విద్యార్థి సంఘంగా ఎదుగుతూ ఎన్ని నిర్బంధాలు, ఎన్ని ఆటంకాలు, కష్టాలు ఎదురైనా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అలుపెరగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ చేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మల్లేష్, వీరన్న నాయక్, ప్రసాద్, భరత్, వంశీ, ధనుంజయ్, వాణిశ్య విద్యార్థులు పాల్గొన్నారు.

పలు వార్డులను ఎమ్మెల్యే పరిశీలన



నవతెలంగాణ - పెబ్బేరు

రోడ్డు వెడల్పు బాధితులందరికీ న్యాయం చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో మెగా రెడ్డి స్థానిక సంస్థల కలెక్టర్ గాంగ్వార్, అధికారులు, పురపాలకవర్గంతో కలిసి పట్టణంలోని పలు వార్డులను ఇబ్బందులు ఉన్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుభాష్ చౌరస్తా నుండి పిజెపి సెంటర్ వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారిపై సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, రోడ్డు విస్తరణ బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అధికారులకు ఆదేశించారు. ఓట్ల విస్తరణలో ఇండ్లు, వ్యాపార దుకాణాలను కోల్పోయిన వారికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈనెల 11, 12వ తేదీల్లో పెబ్బేరు పట్టణంలో జరిగే చౌడమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల మౌలిక వసతులను కల్పించాలని పెబ్బేరు పట్టణ మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు ను ఆదేశించారు. కొందరు పట్టణంలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని జరిపించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటూ పట్టణ ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండును పరిశీలించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి బస్టాండ్ ఆవరణలో సిసి నిర్మాణం బస్టాండ్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పరుస్తామని అన్నారు. కార్యక్రమంలో పురపాలక చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి పాలకవర్గం సభ్యులు, డిఈ ధనయ్య, ఏఈ రమేష్ నాయుడు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తా

● కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఎవరివల్లా సాధ్యం కాదు
● పెబ్బేరులో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ - పెబ్బేరు



ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఎవరివల్ల సాధ్యం కాదని వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనపై విసుగు చెందిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని దీన్ని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని పడగొడతామనడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణలో రండ మాటల సంస్కృతిని తీసుకొచ్చింది గత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఆంధ్ర పాలకులు నాగార్జునసాగర్ నుండి నీటిని తరలించిన ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని, సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు పై.. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మేఘా రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రండ మాటలు నేర్పించిన కేసీఆర్ కదా అని అలాంటి రండ మాటలకు నేడు రిటన్ గిఫ్ట్ ఇస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ ప్రభుత్వం గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాయకులకు రోడ్లపై తిరిగేందుకు కూడా ఇబ్బంది ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడం ఎవరి తరం కాదని పక్కనే ఉండి బాల్క సుమన్ తో మాట్లాడించిన వనపర్తి మాజీ మంత్రికి ఈ విషయం తెలియాలని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కాళీ అవబోతుందని, నాయకులు కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాల్సిందిగా ఆయన హెచ్చరించారు. శిథిలావస్థలో ఉన్న పెబ్బేర్ ప్రెస్ క్లబ్ ను పునర్ నిర్మించాలని అందుకు ప్రభుత్వం తరఫున కృషిచేసి, తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గృహహింస కేసులో నిందితుడికి ఆరు సంవత్సరాల శిక్ష రెండువేల జరిమానా

నవతెలంగాణ - వనపర్తి రూరల్

సెప్టెంబర్ 26 2019 న ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు కాల్చుకొని చనిపోయిన దయ్యపు శివమ్మ భర్త దయ్యపు శివ పెద్దమందడి గ్రామానికి చెందిన ఆమె పెద్దమందడి పోలీస్ స్టేషన్లో భర్తపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి తెలిపారు. ఆమె మరణ వాంగ్మూలం ఆధారంగా తన భర్త తాగి తీవ్రంగా వేధించేవాడని ఆయన చేసిన చిత్రహింసలకు భరించలేక కిరోసిన్ పోసుకొని అంటించుకున్నానని ఆమె వాంగ్మూలం ఆధారంగా కోర్టులో సమర్పిస్తున్నారు. ఆటువంటి కేసు నేరము రుజువు కావడం జడ్జి బి రజిని నేరస్తునికి ఆరు సంవత్సరాల శిక్ష 2000 రూపాయల జరిమానా విధించారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య కోర్టు కానిస్టేబుల్ రాజేందర్ కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

బాధితులకు ఎల్ ఓ సి లు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తి :

పలు రకాల జబ్బులతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఎల్ ఓ సి లను మంగళవారం అందజేశారు. వనపర్తి పట్టణం రాంనగర్ కు చెందిన విజయలక్ష్మికి 1,50,000 ఎల్ఓసి అందజేశారు. బంధ రది పాకుల గ్రామానికి చెందిన బాలస్వామికి 2 లక్షలు, రాజపేటకు చెందిన అబిలకు ?1,80,000, మహమ్మద్ హుస్సేన్ పల్లికి చెందిన సత్యనారాయణకు 2 లక్షల 50 వేలకు సంబంధించిన ఎల్ఓసి లను ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందజేశారు.

16న కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

● వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు
● ఆశ వర్కర్ల సమ్మె నోటీసు అందజేత
● సీఐటీయూ- మండల కన్వీనర్ శ్యామల



నవతెలంగాణ- వనపర్తి :

ఫిబ్రవరి 16న చేపట్టనున్న కూలీల గ్రామీణ బందులు విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మె పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ ఎం. వేణుగోపాల్ లు మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీకి 86వేల కోట్లు బడ్జెట్ కేటాయింపు కంటితుడుపు చర్య అని విమర్శించారు. ఇందులో పాత బకాయిల చెల్లింపులకే 17200 కోట్లు మేరకు నిధులు పోతున్నాయన్నారు. మిగిలిన 69 వేల కోట్ల మందం కోట్ల రూపాయలతో దేశవ్యాప్తంగా కూలీలకు ఏ విధంగా వంద రోజులైనా పని కల్పించగలుగుతారని ప్రశ్నించారు. కాబట్టి దేశంలోని ప్రతి కూలీకి పని కల్పించాలంటే కనీసం మూడు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయింపులు చేయాలన్నారు. కూలీలకు రోజుకు కనీసకూలి 600 ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 200 దినాల పనులు కల్పించాలన్నారు. జాబ్ కార్డు కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు కల్పిస్తూ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి సంవత్సరం బడ్జెట్లో తగ్గింపులు చేస్తూ కూలీల కడుపు కొడుతుందన్నారు. కాబట్టి ఫిబ్రవరి 16వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా కూడా 255 గ్రామాలలో వందలాది మంది కూలీలు గ్రామీణ బంద్లులో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వి.కృష్ణయ్య, సీనియర్ మేట్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, సీఐటీయూ నాయకులు బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ; సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ సమ్మె నోటీస్ ను మంగళవారం వైద్యాధికారులకు ఇవ్వడం జరిగింది. దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహించాలని సిఐటియు ఇతర కార్మిక సంఘాలు పిలుపు భాగముగా తీపుడంపల్లి పిహెచ్ సి ఆశ వర్కర్స్ ఆత్మకూరు, అమరచింత మండల ఆశ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్, వ్య. కా. సా. జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు లు మాట్లాడుతూ. దేశ వ్యాప్తంగా ఉన్న ఆశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆశ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సందర్భంగా కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆశ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పి.ఎఫ్, ఇ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఏ.పి.లో ఇస్తున్నట్లు ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ రాజేశ్వరి, జయమ్మ, సుధ, పద్మ, లావణ్య, స్వరూపా, కవిత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పానగల్ :పానగల్ మండల కేంద్రంలో ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు



ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు పానగల్ పీహెచ్ సి డాక్టర్ శ్రీకాంత్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు ఒరగబెట్టింది ఏం లేదని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు ఊడిగం చేశారు తప్ప, పేదలను నిరుపేదలుగా చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మిన ఘనత బిజెపిదే అనిఅన్నారు. ఆశ వర్కర్లకు ఎన్ హెచ్ ఎం కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి. పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలి, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి, రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలి. ధరల పెరుగుదలను అరికట్టి నిత్యవసర వస్తువుల పై జిఎస్టిని ఉప సవరించుకోవాలి. అట్టడుగు వర్గాల పై దాడి చేత ఆపాలి. సామాజిక న్యాయాన్ని కాపాడాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల మండల నాయకురాలు రేణుక, సుజాత, మహేశ్వరి, లక్ష్మి ఎల్లమ్మ, సరోజమ్మ, లలిత, అరుణ, సంధ్య, రామేశ్వరి, రమాదేవి, గోవిందమ్మ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ అధికారికి సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ -పెద్దమందడి

పెద్దమందడి పి హెచ్ సి దగ్గర ఆశ వర్కర్ల ఆశా డే సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సమ్మె నోటీసు మెడికల్ అధికారికి సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అందజేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు పి. హెచ్. సి అధ్యక్షులు గిరిజ, కార్యదర్శి రాధ, , మండల నాయకులు బాలమని రాగమ్మ పాల్గొన్నారు.

వనపర్తి : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో పెద్దమందడి తాసిల్దార్ కు అంగన్వాడీల సమ్మె నోటీసు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ, మండల నాయకులు రమాదేవి ,కృష్ణవేణి, వెంకటేశ్వరమ్మ ,రామచంద్రమ్మ, రాధ, రాజి , మారోని తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : వనపర్తి జిల్లా గోపాల్పేట మండల మెడికల్ అధికారికి ఆశ వర్కర్లు తమ సమ్మె నోటీసులు అందజేశారు. గోపాల్పేట పి హెచ్ సి దగ్గర ఆశ వర్కర్ల ఆశా డే సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గోపాల్పేట, రేవల్లి మండలాల ఆశా వర్కర్స్ అందరూ పాల్గొన్నారు . పి. హెచ్. సి అధ్యక్షులు లత, కార్యదర్శి అరుణ, జిల్లా నాయకులు శ్యామల, మండల నాయకులు ఇందిరా, మునిత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
బుధవారం ఫిబ్రవరి 07, 2024 www.navatelangana.com

శ్రీనివాస పద్మావతి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్

నవ తెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి ప్రైవేట్ కళాశాలలో ప్రాక్టికల్ పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర వేయి రూపాయలు వసూలు చేసుకుని లక్షల రూపాయల అవినీతికి పాల్పడిన యజమాన్యం పైన కేసులు పెట్టి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .స్కాలర్షిప్ పేరుతో కాలేజీలో అడ్మిషన్ చేసుకొని అడ్మిషన్ అయిన తర్వాత విద్యార్థులకు భయభ్రాంతులకు గురిచేసి మీరు డబ్బులు ఇవ్వకుంటే మీకు ప్రాక్టికల్ ఎగ్జామ్ లో ఫెయిల్ చేస్తా మీ జీవితం నాశనం అయితది అని భయభ్రాంతులకు గురిచేసి 1000 రూపాయలు వసూలు చేసుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా ఇలాగే డబ్బులు వసూలు చేస్తున్నారు కాలేజీ అడ్మిషన్ ఫీజు పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర రెండు వేల రూపాయలు వసూలు చేశారు కావున తక్షణమే జిల్లా అధికారులు కాలేజీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వాళ్ళ డబ్బులు వాళ్ళకు అప్పజెప్పించి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భానుచందర్ శివ లక్ష్మణ్ దినేష్ శివ మనోహర్ పవన్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా అభయుడి రథోత్సవం..

నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం అంగరంగ వైభవంగా హనుమాన్ నామస్మరణతో నిర్వహించారు. మంగళవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవానికి జిల్లా నలుమూలల నుండి కాక సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. అనంతరం ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహన అధికారి సత్య చంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, పోలీస్ సిబ్బంది, అధికారులు, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన రేషన్ షాపు ప్రారంభం

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలలో డీలర్ షాపు నెంబర్ 17 భాస్కర్ షాపును కల్వకోల్ గ్రామ ప్రజల అంగీకారం ప్రకారం షాపును పాత స్థలం నుండి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నందువలన అట్టి షాపును భాస్కర్ కొత్తగేరికి మార్చడం జరిగింది. ఇట్టి షాపును ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. గ్రామ ప్రజలు కోరిన వెంటనే 17వ రేషన్ షాపును మార్చినందుకు గ్రామ ప్రజలు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మీదేవమ్మ, నరసింహ, మధుగారు శివ గౌడు, బిచ్చన్న గౌడు, ఎండి వల్లి మాజీ సర్పంచ్ పెబ్బేటి ఈదన్న ,కురుమయ్య, మద్దిలేటి, శంకరయ్య, కడ్తాలరాంబాబు, కాంగ్రెస్ యువనాయకుడు క్రాంతి కుమార్, మహేష్, శివ మాజీ ఉపసర్పంచి వెంకటస్వామి , చట్టమాని వెంకటస్వామి, ఉప సర్పంచ్ పుట్ట రాముడు గ్రామ పెద్దలు, యువ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

తిమ్మాజిపేట : నేడు సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక లో ఉదయం 11 గంటలకు ఉంటుందని ఎంపీడీవో కరుణశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. అలాగే మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

నేడు మండల జానపద కళాకారుల నూతన కమిటీ ఎన్నికలు

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో జానపద కళాకారుల సంఘం తేదీ07.02.2024 బుధ వారం ఉదయం 11 గంటలకు నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది మండల జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు తుపాకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ కళారూపాలు అనగా జానపద కళాకారులు, యక్షగానం కళాకారులు భజన కళాకారులు, కోలాటం కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా కళాకారుల అధ్యక్ష కార్యదర్శులు వస్తున్నారని ఆయన తెలిపారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం లో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ ,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శివశంకర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆనందు జి, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ళ శంకరయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, ఏం శ్రీనివాసులు చిన్నపాగ శ్రీనివాసులు బాల పేరు తదితరులు పాల్గొన్నారు

ఫుడ్ ఫెస్టివల్ విజయవంతం

కందనూలు : నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ పి జి (ఆర్ట్స్ అండ్ కామర్స్) కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. ఫెస్టివల్ లో దాదాపుగా 50 నుంచి 100 వివిధ ఆహార పదార్థాలు మరియు 20 రకాల గేమ్స్ ను కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రారంభానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే శ్రీ కూచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొని వివిధ రుచులను ఆస్వాదించి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి దొడ్ల ఈశ్వర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బీజ్యా రాజుకుమార్ రెడ్డి,తీగల సునేంద్ర వివిధ వార్డుల కౌన్సిలర్లు పుర ప్రముఖులు పత్రిక విలేకరులు వివిధ కళాశాలల అధ్యాపక బృందం మరియు కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

బహుజన ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక.

నవతెలంగాణ - అచ్చంపేట

నాగర్ కర్నూల్ జిల్లా బహుజన ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాజుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా అవుట చెన్నయ్య లను ఎన్నుకున్నారు బహుజన ఉపాధ్యాయ సంఘం (బి టి ఎ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సిద్ధార్థ మహదేవ్ సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు: డాక్టర్ శాగంటి మల్లేష్, కార్యనిర్వాక అధ్యక్షులు గాజుల బాలరాజు ,కోశాధికారిగా ఎల్లికంటి కరుణాకర్, ఉపాధ్యక్షులు నారుమోళ్ళ రవిందర్, సంయుక్త కార్యదర్శి ఇమ్మడి వెంకటేష్, సాంస్కృతిక ప్రచార కార్యదర్శి మూడవత్ రాజు, కార్యదర్శులు కుందేటి వసంత్ కుమార్, లనుఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సిద్ధార్థ మహదేవ్ ,మండలాల నాయకులు మొక్కురాల శ్రీనివాసులు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఉత్సవ కమీటీ ఎంపిక..

ఊరుకొండ : నాగర్ కర్నూల్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఊర్కొండ మండలంలోని ఊర్కొండ పేట శ్రీ పబ్బతి అభయాంజనేయస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఉత్సవ కమీటీ ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయంలో అవినీతి లేని పాలన అందించాలని.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని అన్నారు.ఉత్సవ కమిటీ సభ్యులుగా చింతల మనోహర్ రెడ్డి, నర్సిరెడ్డి, రమేష్ నాయక్, చుక్కాపురం అంజయ్య గౌడ్, మ్యాకల సువర్ణ, మొందేళ్ల అశోక్, పీ. గోపాల్,వట్టం వెంకటయ్య, పోలె లక్ష్మమ్మ, గుండ్లపల్లి అలివేల, కొమ్మగోని సంగప్ప గౌడ్, కప్పెర చంద్రయ్య, గుండమోని మల్లేష్, దత్తాత్రేయ శర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కేసీఆర్ ను కలిసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ- వెల్దండ



తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎల్లన్న జడ్పీటీసీ ద్యప విజితా రెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో పాటు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి విజిత రెడ్డి త్వరలో జరగనున్న తన కుమారుని పెళ్లి వేడుకలకు హాజరుకావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు శుభలేఖ అందజేసి రావాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా త్వరగా కొలుకొని అసెంబ్లీకి వచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలకు మంచి స్పందన ఉందన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి

- కొల్లాపూర్ లో గౌడ ఆత్మీయ సమ్మేళనం
- ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ -కొల్లాపూర్



బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గౌడ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. సభా వేదికపై మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గౌడ కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. హామీల అమలులో గత ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రస్తుతం కులవృత్తిని ఆధారంగా చేసుకొని గౌడ కులస్తులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు తోడ్పాటునందిస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈత, తాటివనాల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నదన్నారు. గీత కార్మికులకు పనిముట్లు, కల్లు, ఆధునిక పద్ధతుల్లో అభివృద్ధిచేయుటకు తగు సహాయక చర్యలకు కృషిచేస్తామని తెలిపారు.

16న సమ్మెను జయప్రదం చేయాలి

- ఉద్యోగ భద్రత , సమస్యల పరిష్కారం చేయాలి
- సీఐటీయూ ,కేవీపీఎస్ నాయకులు







కందనూలు : ఐసిడిఎస్ పరిరక్షణ గ్రాటిటి కనీస వేతనం ఉద్యోగ భద్రత తదితర సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫిబ్రవరి 16 సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడీలతో కలిసి ప్రాజెక్ట్ ఇంచార్జ్ పిడి దమయంతి కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పొదిల రామయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐసిడిఎస్ కు నిధులు తగ్గించి ఐసి డిఎస్ ప్రైవేట్ సంస్థలకు అప్పగిప్పేందుకు సిద్ధం చేసిందన్నారు. ఐసిడిఎస్ తీసివేస్తే పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు పౌష్టికాహారం అందక రక్తం లేక చనిపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారులి. లిఐసిడిఎస్ ను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరిపై ఉందన్నారు. ఐసిడిఎస్ కు నిధులు పెంచి బలోపేతం చేయాలని వారు కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . కార్యక్ర మంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, అంగ న్వాడి టీచర్లు వెంకటమ్మ అంజన్నమ్మ, యాదమ్మ అనురాధ, సుగుణ, కృష్ణమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మికులు, కర్షకులకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నాడని సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు విమర్శించారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించే తలపెట్టిన సమ్మెకు మద్దతుగా పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ సంపద మొత్తం కార్పోరేట్ శక్తులకు దోచి పెట్టి పేద ప్రజలపై పన్నుల భారం మోపుతున్నాడని విమర్శించారు. కేవలం కులం, మతం ఆధారంగా పాలన సాగిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సిఐటియు నాయకులు శివరాములు, మాసమ్మ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, రామస్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ పార్వతమ్మ పిలుపునిచ్చారు. పట్టణంలోని సిడిపిఓ ఆఫీసు లో జూనియర్ అసిస్టెంట్ నీలమ్మకు సమ్మె నోటీసు అందజేశారు.కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు భారతి, కవిత,బుషీర, జ్యోతి, పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంత బజార్ దగ్గర అడ్డా కూలీల ఫిబ్రవరి 16 న సమ్మెకు కూలీలు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్. జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ,కాకునూరి మధు సుధా కర్ రాముడు యాదయ్య వెంకటయ్య చంద్రయ్య తది తరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : ఫిబ్రవరి 16 దేశవాప్తకార్మికల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ అన్నారు. పెంట్లవెల్లి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలంటూ పెంట్లవెల్లి ఎంపీడీవో ఆఫీసులో సూపర్డెంట్ గారికి సమ్మె నోటీసు అందజేశారు. ఫిబ్రవరి 16 తారీఖు నాడు జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ చందు ఈశ్వర్ కృష్ణయ్య చిన్నమ్మ వెంకమ్మ అంబులమ్మ చిన్న నరసింహ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

కొల్లాపూర్ : కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయలో సిడిపిఓ వెంకటరమణ గారికి అంగన్వాడీ లతో కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు.ఐసిడిఎస్ నురక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరిపై ఉందన్నారు. ఐసిడిఎస్ కు నిధులు పెంచి బలోపేతం చేయాలని వారు కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.ఈనెల 16న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకురాలు టి లక్ష్మి, హుస్సేన్ అమ్మ, చెన్నమ్మ, శ్రీశైల మ్మ వాణి తదితరులు పాల్గొన్నారు.





సావిత్రిబాయి, పూలే విగ్రహ నిర్మాణాలకి భూమి పూజ



కోడేరు : మండల కేంద్రంలోని గుట్ట కాలనీ యువకులు మహేష్, లోకేష్, మల్లి కార్జున్ మరియు కాంగ్రెస్ నాయకుల ఆహ్వానం మేరకు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం సావిత్రిబాయి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలైన దూ రెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పుట్ట రాము కు పలు వురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలంలోని వివిధ గ్రామాల పేదింటి ఆడపిల్లలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సాయంగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం ఉప్పునుంతల మండల రెవెన్యూ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెష్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెల్టూరి రేణయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి రాత్లావత్ కృష్ణ, శేఖర్ గౌడ్, నాయకులు శేఖర్ యాదవ్, నందన చారి,ప్రశాంత్ రెడ్డి, మధు రెడ్డి, మండల అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అబ్రహర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బహుజన ఉపాధ్యాయ నూతన సంఘం ఎంపిక

నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్ కర్నూల్ జిల్లా బహుజన ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా గాజుల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా అవుట చెన్నయ్య ను మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సిద్దార్థ మహదేవ్ సమక్షంలో నాగర్ కర్నూల్ జిల్లా బహుజన ఉపాధ్యాయ సంఘం కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శాగంటి మల్లేష్, కార్యనిర్వాక అధ్యక్షులు గాజుల బాలరాజు, కోశాధికారి ఎల్లికంటి కరుణాకర్, ఉపాధ్యక్షులు నారుమోళ్ళ రవిందర్,సంయుక్త కార్యదర్శి ఇమ్మడి వెంకటేష్,సాంస్కృతిక ప్రచార కార్యదర్శి మూడవత్ రాజు,కార్యదర్శులు కుందేటి వసంత్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సిద్దార్థ మహదేవ్,మండలాల నాయకులు మొక్కురాల శ్రీనివాసులు, కుంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో 'ప్రత్యేక' పాలన

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లాలోని 461 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి రానున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ గురువారం తెలిపారు. గురువారంతో సర్పంచుల పదవీకాలం ముగియ నుండటంతో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఆమోదంతో 461 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం నియమితులైన గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారు లందరూ శుక్రవారం బాధ్యతలు చేపట్టాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆయా మండలాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీవో, ఎంఈఓ లు, డీటీ, ఆర్ఐ, ఇంజినీర్లు, ఇతర గెజిటెడ్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా జిల్లా కలెక్టర్ ఆమోదంతో నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరు కావాలని ఆయన సూచించారు.

రోడ్డు రవాణా రంగాన్ని రక్షించండి

నవతెలంగాణ - కందనూలు

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ భారత న్యాయ సంహితలో ప్రమాదకరమైన సెక్షన్ 106 ట1)(2) రద్దు చేయాలని ఫిబ్రవరి 16 దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా జరుగుతున్న గ్రామీణ బందును జయప్రదం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన రవాణా రంగ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు బిజెపి ప్రభుత్వంఅనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు ,వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు ఐక్యవేదిక 2024 ఫిబ్రవరి 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించారులి, లిఈ నిర్ణయంలో భాగంగా మన రాష్ట్రంలో రవాణా రంగా కార్మికులు కూడా సమ్మెలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని, తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు పిలిపిస్తున్నదిలి లిపారిశ్రామిక విధాల చట్టం 1947 సెక్షన్- 22 సబ్ సెక్షన్(1) అనుసరించి 2024 ఫిబ్రవరి 16న జరిగే దేశ రాష్ట్ర కార్మిక సమ్మెలో గ్రామీణ భారత్ బంద్ రవణారంగ కార్మికులు అన్ని రకాల వాహనాలు డ్రైవర్లు ఆటో, బొలెరో క్యాబ్, లారీ ,డిసిఎం, స్కూల్ బస్సు ,జీపు, అంబులెన్స్, ట్రాక్టర్ హెయిర్ బస్, ట్రాలీ, టాటా ఏసీలి లిడ్రైవర్స్ ఈ సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు. మోడీ నేతృతంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో రోడ్డు రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టు మిట్టాడుతుందన్నారు. కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు కురుమూర్తి పొదిల రాజు సుధాకర్, విజయ్, సాయి ,మల్లేష్, వెంకటేష్, బాలస్వామి, కృష్ణయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కందనూలు : తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తాన ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధించడానికి అభ్యర్థులు ధరఖాస్తు చెసుకోవాలని ధరఖాస్తుకు అభ్యర్థులు ఏంఎ ఇంగ్లీష్ పూర్తిచేసి ఉండి కనిష్టంగా 55 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, 08-02-2024 సాయంత్రం నాలుగు గంటల వరకు కళాశాలలో అప్లై చేసుకోవాలని సూచించారు.

రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రచయితల,కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడి గౌరవించిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పెద్దకొత్తపల్లి మండల కళాకారులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కళాకారుల సంఘం అధ్యక్షులు తుపాకుల వెంకటేష్ ,మండల కళాకారుల కార్యదర్శి కే నరసింహ బిల్ల ఎల్లయ్య ఒరే ఎల్లయ్య దండు పాపయ్య వివిధ కళాకారుల బృందాలు పాల్గొని ఆటపాటలతో ఆనందింపజేశారు.

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రం బల్మూరులో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.ఇలాంటి అనుచిత వ్యాఖ్యలకు పాల్పడడం మంచిది కాదని మరోసారి ఇలాంటి సంఘటనలకు ఎవరైనా పాల్పడితే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. బాల్క సుమన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఖదీర్, చంద్రమౌళి, వెంకటయ్య మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వంగూరు : సీఎం యనుమల రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సార్ ఆదేశాల మేరకు వంగూరు మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అందరు కలిసి కెసిఆర్ , బాల్క సుమన్ లా దిష్టిబొమ్మలను ఐఓబి పాత బ్యాంకు దగ్గర దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి జనార్ధన్ జంగయ్య వేమారెడ్డి వెంకటయ్య శివశంకర్ సతీష్ రెడ్డి రాజు దశరథం ఖయ్యూమ్ చంద్రశేఖర్ జైపాల్ విష్ణు వెంకటయ్య కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు





పెద్దకొత్తపల్లి : బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేగా గౌరవ పదవిలో ఉండి సీఎం రేవంత్ రెడ్డి పై చౌకబారు మాటలు మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని ఇలాంటి మాటలు పునరావృతం అయితే జరగబోయే పరిణామాలకు మీరే బాధ్యులు కావాల్సి వస్తుందని, కొల్లాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షుడు దాసరి ఉదయ్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి , నాగర్ కర్నూల్ యూత్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ కొణిదల రాము, కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ వంగ భాస్కర్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారంకొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి ఉదయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బి ర్ స్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ దిష్టి బొమ్మ దగ్నం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రమేష్ గౌడ్ , మహేష్ యాదవ్. కటం నారాయణ, శేఖర్ యాదవ్ ,పెద్దకొత్తపల్లి యూత్ కాంగ్రెస్ మండలం వైస్ ప్రెసిడెంట్ నాగబాబు నాయకులు, కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాసరి ఉదయ్ యాదవ్ కుమార్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు గౌ"ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నామన్నారు.

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని చెప్పుతో కొడతానన్న వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోని రేవంత్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేకుంటే తెలంగాణ వ్యాప్తంగా బాల్క సుమన్ ను ఎక్కడ తిరుగనివ్వమని టిపిసిసి డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యాల చెన్నయ్య హెచ్చరించారు. కేవలం బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మెప్పు కోసమే బాల్క సుమన్ దిగజారి మాట్లాడడం సమంజసం కాదని మీ చరిత్ర ఎవరికి తెలియనిదని ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ ఉద్యమం పేరుతో అమాయక విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకున్న నీచపు చరిత్ర బాల్క సుమన్ ది అని ఆయన రాజకీయంగా ఎదగడం కోసం విద్యార్థుల ప్రాణాలను బలి పెట్టాడని ఆరోపించారు.బాల్క సుమన్ కేసీఆర్ ఇంటి దగ్గర కాపలా కుక్కలాగా ఉండి కేసీఆర్ మోచేతి నీళ్లు తాగి బతికిన నీవు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి కాదని అన్నారు. మీరు వాడిన భాష రాజకీయ విలువలను దిగజార్చే విధంగా ఉందని కేవలం నీవు ఒక ఎస్సీ కులానికి చెందిన వ్యక్తివి అని ఇలా అడ్డమైన భాషలు వాడి నన్నేం చేస్తారనుకుంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారంతా నీపై మూకుమ్మడి దాడి చేయడానికి కూడా వెనకాడబోరని ఇలాంటి పదాలు వాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకుంటే నాలుక కత్తరిస్తామని అన్నారు.

ఉప్పునుంతల : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రేవంత్ రెడ్డి పైన ఇష్టం వచ్చినట్లు మాటలు అంటూ చెప్పు చూయిస్తూ వ్యక్తిగత దూషణలు చేయడం జరిగింది. దీనిని ఖండిస్తుజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గౌరవ శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశానుసారంగా ఉప్పునుంతల మండల కేంద్రంలో పోచమ్మ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట, అనంత రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు,కేటి రామారావు, బాల్క సుమన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింహా రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్టూరి రేణయ్య, ప్రధాన కార్యదర్శి రాత్లావత్ కృష్ణ,తాలూకా అసెంబ్లీ కార్యదర్శి శేఖర్ గౌడ్,సెల్ అధ్యక్షులుశ్రీను,అధ్య క్షులురాంచంద్రయ్య, భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

• స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి శివప్రసాద్



ఉండవల్లి : ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాధి కారి శివప్రసాద్ సూచించారు. మంగళవారం అల్లంపూర్ చౌరస్తా లోని విశ్వశాంతి పాఠశాలలో ఆయా పాఠశాలలోనే ఉపాధ్యా యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయం ఆసన్నమైనదని, విద్యార్థులను పరీక్షలు రాసినందుకు సంసిద్ధం చేయా లన్నారు. సూచనలు, సలహాలు పరీక్ష రాసే విధానం తదితర వాటిపై అవగాహన కల్పించి భయాందోళన లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు సిద్ధం చేయాలని కోరారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి అందరూ హాజరుకావాలని , గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉండవల్లి , మానపాడు మండలాల పాఠశాలలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి మండల కమిటీ సమావేశం



ధరూర్ : జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యాలయంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ ఆధ్వర్యంలో మంగళవారం కేటీదొడ్డి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితిని ప్రజల్లో బలోపేతం చేసే విధంగా పనిచేయాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు . అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే విషయమై గ్రామ కమిటీ నాయకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ బీ ఎం .సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశహాలు నందు గద్వాల్ , అలంపూర్ నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ ల తో కలిసి హాజరై కలెక్టర్ మాట్లాడారు. సర్పంచుల పదవీకాలం ముగిసి నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లోని 255 గ్రామపంచాయతీలకు 101 మంది మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, ఈనెల రెండవ తేదీన వీరు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఈ నెల 7 నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నూతన పంచా యతీరాజ్ చట్టాలపై ప్రత్యేక అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజా ప్రతినిధులు లేని లోటు కనపడకుండా పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో నిత్యం జరిగే పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించాలని, హరితహారం క్రింద నాటిన మొక్కలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలని, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్వహణ, విద్యుత్ దీపాల ఏర్పాటు పై పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రెండు నెలలకు జరిగే గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు అధ్యక్షత వహించి ఆదాయ వ్యయాలపై సమీక్షించాలని, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపొందించి (ఇ గ్రామ స్వరాజ్ పోర్టల్) లో నమోదు చేయాలని, ఫిబ్రవరి 28 వరకు 100 శాతం ఇంటి పన్నులు వసూలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎండా కాలం రాబోతున్నందున తాగునీరు సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని , మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీలలో అక్రమ వెంచర్ల ఏర్పాటుపై దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ గ్రామ పంచాయతి యొక్క ప్రధాన బాద్యతల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతి అధికారి పవర్ పాయింట్ ప్రాజెక్టు ద్వారా గ్రామ పంచాయతి విధులు, విదానాలపై వివరించారు. జిల్లా గ్రామీణ అభివృధి అధికారి ఎస్ ఆర్ ఈ జీ ఎస్ పనులపై వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్యాం సుందర్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమా దేవి, జెడ్పీసీఈఓ కాంతమ్మ , ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

నేషనల్ టూరిజం సెక్రటరీకి వినతి



ధరూర్ : జూరాల బృందావన్ గార్డెన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ఎంపీ రాములుతో కలిసి నేషనల్ టూరిజం సెక్రటరీ విద్యావతికి ,గద్వాల నియోజకవర్గంలో నిర్మిస్తున్న నేషనల్ టూరిజం సెక్రటరికి వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం రేవులపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న జూరాల ప్రాజెక్టు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న బృందావన్ గార్డెన్‌ను స్వదేశీ దర్శన్ పథకంలో భాగంగా అభివృద్ధి పనుల నిమిత్తం మరో రూ.84 కోట్ల రూపాయలు కేటాయించాలని మూడు రాష్ట్రాలతో సంబంధం ఉన్న నడిగడ్డకు చారిత్రతాత్మకత కలిగిన విద్వాత్గద్వాలకు గద్వాల పట్టు చీరలకు, ప్రాచీన కోటలకు, కృష్ణనది పరివాహక ప్రాంత దేవాలయాలకు, పర్యాటక ప్రదేశాలకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నందున పర్యాటక అభివృద్ధిని పెంపొందించుటకు పర్యాటకుల సౌకర్యార్థం బృందావన్ గార్డెన్ అభివృద్ధి నిమిత్తం నిధులను మంజూరు చేయాలనీ జాతీయ టూరిజం సెక్రటరీగారికి వినతిపత్రం అందజేశారు. ఇందుకు గాను సెక్రటరీ సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు.

12న నులిపురుగుల నివారణ దినోత్సవం



జోగులాంబ గద్వాల : జిల్లాలో ఈ నెల 12వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్సు సమావేశం మందిరంలో నిర్వహించిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ఈ నెల 12న జరుగనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, అంగన్ వాడీ సెంటర్లు, కళాశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు అందించే విధంగా సంబందిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని గ్రామాలలో టాం టాం ద్వారా ప్రజలకు అవగహన కల్పించాల న్నారు. ఈ నెల 19వ తేదీలోగా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులందరికీ 100 శాతం నివారణ మాత్రలు అందించే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం 1 నుంచి 19 సంవత్సరాల వయసు వరకు రెండుసార్లు మాత్రలు అందించడం జరుగుతుందని, 2 సంవత్సరాల వయసు లోపు వారికి అర మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల వయసు వారికి 1 మాత్ర అందించడం జరుగు తుందని తెలిపారు. మాత్ర వేసుకునే ముందు విద్యార్థులు భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు, అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ , డాక్టర్ సిద్దప్ప, జిల్లా ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ హృదయరాజు, డీపీఓ శ్యాం సుందర్, శిశు సంక్షేమాధికారి ముసాయిదాబేగం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై అనుచిత వ్యాఖ్యాలు సరికాదు

• కాంగ్రెస్ నాయకులు



అయిజ : సీఎంపై టీఆర్ఎస్ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖాలు చేయడం తగదని కాంగ్రెస్ నాయకులు షేక్షావలి ఆచారి , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దిలేటి హెచ్చరించారు. మంగళవారం పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన టీఆర్ఎస్ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కాంగ్రెస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలతో తల్లి సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను అప్పుల పాలు చేసి ఆగం చేసిన తెలంగాణ రాష్ట్రాన్ని చక్కదిద్దుటకై ప్రజలు కోరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యాలు చేసి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. అనుచిత వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవాలని, ఇలాంటి ఆరోపణలు మునుముందు చేస్తే బాల్క సుమన్‌కు కాంగ్రెస్ నాయకులు తగు రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జయన్న కౌన్సిలర్ రాణమ్మ , జిల్లా జనరల్ సెక్రెటరీ సాంబశివుడు, ,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పాండురంగ ,జిల్లా జనరల్ సెక్రెటరీ రాజు, పట్టణ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఫిరోజ్ ,బ్రహ్మయ్య ,లక్ష్మన్న, మధు, తదితరులు పాల్గొన్నారు.

బాల్క సుమన్‌పై ఫిర్యాదు..

ధరూర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన అనుచిత వాఖ్యాలను నిరసిస్తూ.. కాంగ్రెస్ మండల నాయకులు రేవులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాల్కసుమన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు దేవన్న, టైలర్‌సురేష్ , రాజు , నాగన్న తదితరులు పాల్గొన్నారు.



16న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



గట్టు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని గోడపత్రిక విడుదల చేశారు. గట్టు మెడికల్ ఆఫీసర్‌కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ 10 సంవత్సరాలు అధికా రంలో ఉండి రైతాంగ, కార్మిక వర్గ సమస్యల పరిష్కరించలేదని , కేవలం అచ్చా దిన్ విశ్వగురు ఆత్మనిర్భార్ భారత్ మేక్ ఇన్ ఇండియా అని మోసపూరిత నినాదాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తుందని , రైతులకు వ్యవసాయాన్ని పండగ చేస్తామని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో కూరుకుపోయేటట్టు చేశారని ఎద్దేవాచేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు ఉపాధి కరువైందని, మరోపక్క భారతదేశంలో సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా పెట్టుబడి దారులకు, దోపిడీదారులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. పౌర హక్కులకు భంగం వాటిల్లు తోందని, మహిళలపై దాడులు , హత్యలు, అత్యాచా రాలు నానాటికి పెరిగిపోతున్నాయని, నిత్యావసర వస్తువుల ధరలు, అలాగే పెట్రోల్ , డీజిల్ , వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతు న్నారని వాపో యారు. స్వయం ప్రతిపత్తి సంస్థలను రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారని అన్నారు. వీటి పరిరక్షణతో పాటు అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని , కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, కేంద్రప్రభుత్వం తీసుకు వచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు భారత రాజ్యాంగ లౌకిక పరిరక్షణకు ఫిబ్రవరి 16న నిర్వహి స్తున్న సమ్మెను గట్టు మండల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరస్వతి , చంద్రకళ , రాధ, లక్ష్మి , వీరేశమ్మ , సుజాత , అనురాధ , గోపాలు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : ఈ నెల 16న బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై గ్రామీణ బంధు సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బీజేపీ ప్రభుత్వంపై అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టి నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు. గత పది సంవత్సరాల నుంచి బీజేపీ ప్రభుత్వం దేశంలో చేస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాలతో ప్రజల జీవన విధానం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతూ వచ్చిందని తెలిపారు. దేశంలో 80 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగున ఉన్నారని , 2024 ఏప్రిల్ రాబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని దించే లక్ష్యంగా పనిచేయాలని కార్మిక వర్గాలకు పిలుపునిచ్చారు. రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీ ఇచ్చింది కానీ అమలు చేయలేదని, వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పండుతున్నదని అన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించలేదని, ఉద్యమంలో 750 మంది రైతు చనిపోతే ఆ కుటుంబాలకు న్యాయం జరగలేదని పేర్కొన్నారు. వామ పక్షాల ఒత్తిడితో వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుందని తెలిపారు. సమ్మెలో అందరు భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. మొత్తం 18 డిమాండ్స్‌పై పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

• ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



గట్టు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద కోరారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నర్మద , సభ్యులు మంగళవారం ఆ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, మూత్రశాలలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో కూర్చోవడానికి సరైన గదులు లేక చెట్ల కింద కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులు వారికి వివరించారు. తాగడానికి నీళ్ల లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మూత్రానికి దూరంగా వెళ్లే పరిస్థితి ఉందని, ఇక్కడ ఉన్న వాటిని కూడా వాడుకోలేని పరిస్థితి నెలకొందని, గదులకు తాళాలు వేసినట్లు తెలిపారు.పాఠశాల ఆవరణలోకి పాములు, పందులు తదితరవి వస్తుంటాయని, ఇక్కడ ఎవరూ పట్టించుకోవడంలేదని విద్యార్థులు వాపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడున్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తా నన్నారు. అసలే ఇక్కడ గట్టు మండలం విద్యలో చాలా వెనుకబడి ఉందని చెప్తూనే ఉంటారని, కానీ ఇలాంటి సమస్యలు అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించు కోకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేదంటే పాఠశాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యా ర్థులకు సరైన సౌకర్యాలు, సరైన ఉపాధ్యాయులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక్కడ భోజనం అతి దారుణంగా ఉంటు ందని తెలిపారు. ఇక్కడ ఎవరు కూడా అన్నం తిన డానికి ఒక విద్యార్థి కూడా ఇష్టపడడం లేదని పేర్కొ న్నారు. జిల్లా అధికారులు పాఠశాలను సందర్శిం చాలని కోరారు. ఇక్కడి సమస్యలపై ఒక నివేదిక తయారు చేసి కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలోని విజయలక్ష్మి , రూప తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇసుక అక్రమ రవాణ చేస్తే చర్యలు : ఎస్పీ

• జిల్లాలో ప్రత్యేక పోలీస్ బృందాలు • అక్రమంగా మొర్రం తరలిస్తున్న 4 టిప్పర్లు, 9 ట్రాక్టర్‌లు పట్టుకున్న బృందాలు



జోగులాంబ గద్వాల : జిల్లా లో ఇసుక, పీడీఎస్ బియ్యం, మొర్రం తదితర వాటిని అక్రమ రవాణా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,వాటి నియంత్రణకు జిల్లా లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు అక్రమ రవాణ ను నియంత్రించడం జరుగుతుందని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా లో సోమవారం రాత్రి అక్రమంగా మొర్రం తరలిస్తున్న నాలుగు టిప్పర్లు, 9 ట్రాక్టర్ లను పోలీస్ ప్రత్యేక బృందాలు దాడి చేసి పట్టుకున్నయని, గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనంతపూర్ గుట్టల నుంచి మొర్రం తరలిస్తున్న 4టిప్పర్ లను, ఐజ పోలీస్ స్టేషన్ పరిధిలో మొర్రం తరలిస్తున్న 9 ట్రాక్టర్ లను ప్రత్యేక పోలీస్ బృందాలు నిఘా వేసి పట్టుకోని ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో వాటి పై కేసులు నమోదు చేయించడం ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో జిల్లా లో ఇసుక, మొర్రం అక్రమ రవాణా చేసే వారి పై పలు కేసులు నమోదు చేసి అట్టి వాహనాలను, ప్రాపర్టీ నీ సీజ్ చేసి సంభందిత అధికారులకు అప్పగించడం జరిగిందనీ, గత నెల లో 72 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాం పట్టుకుని 6 కేసులు నమోదు చేశామని, ఈ నెల నుంచి వాటిని జిల్లా లో సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అందులో బాగంగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ బృందాలు గ్రామ స్థాయి నుంచి రహస్య సమచారం సేకరించి అక్రమ రవాణాను ఛేదించి కేసులు నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు. ఇసుక, పీడీఎస్ బియ్యం, మొర్రం తదితర వాటిని అక్రమ రవాణ చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ,అట్టి వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ అన్నారు.

అక్రమంగా తరలిస్తున్న..
240 లిటర్ల కర్నాటక మద్యం పట్టివేత



జోగులాంబ గద్వాల : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కర్నాటక రాష్ట్రం నుండి కర్నూల్ గుండా ఆంధ్ర ప్రదేశ్ కు షిఫ్ట్ కారులో తరలిస్తున్న కర్నాటక మద్యంను పక్క సమచారం తో గట్టు పోలీస్ లు నిఘా వేసి పట్టుకున్నారని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుంచి షిఫ్ట్ కారులో ఎలాంటి అనుమతులు లేని కర్ణాటక మధ్యంను గట్టు మండలం బల్గెర చెక్ పోస్టు గుండా ఆంధ్రప్రదేశ్ కు తరలిస్తున్నట్లు గట్టు పోలీసులకు నమ్మదగిన సమచారం రాగ గట్టు ఎస్సై రామకృష్ణ, కానిస్టేబుల్ చంద్ర బాబు నాయుడు మరియు ఇతర సిబ్బంది ఈ రోజు ఉదయం తెల్లవారు జామున బల్గెర చెక్ పోస్టు నందు నిఘా ఉంచి వాహనాల తనిఖీలు చేపట్టగా కర్ణాటక రాష్ట్రం ఎర్రగిర నుండి బల్గెర చెక్ పోస్టు, కర్నూల్ మీదుగా ఆంధ్ర ప్రదేశ్ కు తరలించేందుకు షిఫ్ట్ కారులో 20 కాటన్ లు (240 లీటర్లు) 76,800/- రూపాయల విలువ గల కర్ణాటక మధ్యం ను తీసుకెళుతును వాహనం ను వ్యూహాత్మకంగా గుర్తించి పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇట్టి సంఘటన పై మధ్యం ను తరలిస్తున్న కర్ణాటక రాష్ట్రం కు చెందిన సుదర్శన్, రాజ శేఖర్, నరేష్ ల పై మరియు ఒనర్ వెంకటేష్ పై కేసు నమోదు చేసి అట్టి వాహనాన్ని, మధ్యం ను సీజ్ చేయటం జరిగిందని తెలిపారు. జిల్లా లో రాష్ట్రా ప్రభుత్వ అనుమతి ఉన్న షాప్ లలో ప్రభుత్వ అనుమతి ఉన్న మధ్యం కు మాత్రమే రవాణా, అమ్మకాలకు అనుమతి ఉన్నదని, తదితర ఎలాంటి అక్రమ రవాణకు జిల్లా లో అవకాశం లేదనీ ఇలాంటి వాటి పై పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని ఎస్పీ హెచ్చరించారు.

లిక్కర్ పట్టివేత.. ముగ్గురుపై కేసు నమోదు



గట్టు : కర్ణాటక రాష్ట్రానికి చెందిన వందన బార్ అండ్ రెస్టారెంట్ వెంకటేష్ ఆదేశాల మేరకు.. కర్ణాటకకు చెందిన మందును షిఫ్ట్ కారు వాహనంలోని ఎరిగేరి నుంచి కర్నూలుకి తీసుకువెళ్తున్నట్లు సమాచారం రాగా గట్టు ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో వెళ్లి బలిగెర చెక్పోస్ట్ వద్ద కారును తనిఖీ చేశారు. అందులో కర్ణాటక చెందిన లిక్కర్ ఉండడంతో కార్ సీల్ చేసి గట్టు పోలీస్ స్టేషన్కు తరలించారు. కారులో ఉన్న ముగ్గురిని ఎరిగెర లింగంకాన్ దొడ్డికి చెందిన ముగ్గురు సుదర్శన్, రాజు గౌడ్ ,నరేష్ గౌడ్ లను పట్టుకొన్నారు. తరువాత అట్టి కాటన్ బాక్స్‌లను పరిశీలించగా అది కర్ణాటక చెందిన మద్యం అని తెలిసి కారు, ముగ్గురు వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీగా సునంద్



గట్టు : మండలంలోని బలిజర గ్రామానికి చెందిన సునంద్‌ను గద్వాల నియోజకవర్గ బీఎస్ పీ నియోజకవర్గ ఇన్‌చార్జీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతతో రాజ్యాధికారం కోసం పని చేస్తాననీ అన్నారు. బడుగు , బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బహుజన రాజ్యం కోసం పాటు పడుతానని అన్నారు.

నేటి నుంచి 14 వరకు ..
ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



నారాయణపేట టౌన్ : నేటి నుంచి అన్ని గ్రామ పంచాయతీలలో ఫిబ్రవరి 14వ తేదీ వరకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో బుధవారం నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో రోడ్ల, డ్రైనేజీల పరిశుభ్రత, చెత్త తొలగించుట, ఫాగింగ్ చేయుట, మొక్కలకు నీరు పోయుట, డ్రై డే తదితర కార్యక్రమాలు రోజువారి ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.

ఏపీఎంకి సమ్మె నోటీస్ అందజేత



ఊట్కూర్ : ఈ నెల 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో బాగంగా వీవోఏలు సమ్మెలో పాల్గొంటారని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో ఏపీఎంకి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలి, ఉద్యోగ భద్రత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల. 16న జరిగే కార్మిక గ్రామీణ భారత్ బందులో మక్తల్ మండలంలోని వీవో ఏలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవో ఏల సంఘం జిల్లా నాయకులు రామ్ రెడ్డి, రాము, లోకేష్, వసంత తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



మరికల్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ కే. మురళి అన్నారు. రోడ్డు భద్రత వారోత్స వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం , వికాస వేదిక ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చౌరస్తాలో వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ ఎస్సై కే మురళి మాట్లాడుతూ వాహన దారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెంట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, సీట్ బెల్ట్ బెల్ట్, తప్పకుండా ధరించాలని, పలు సూచనలు చేశారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికాస వేదిక కన్వీనర్ కే అంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ ,అశోక్, శివరాజ్, పవన్, రవి ,భాను, నాగరాజ్ ,నవీన్, అన్వర్, మోహన్, వికాస వేదిక కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి : టీ. సాగర్



నారాయణపేటటౌన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక , ప్రజా , రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ, ఇఫ్టూ, రైతు సంఘాల అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మిక వర్గం సమస్యలపై దృష్టి పెట్టకుండా మన దేశంలో ఉన్నటువంటి పెట్టుబడి దారులకు భూస్వాములకు దేశ సంపదను దోచి పెట్టేందుకు బీజేపీ పాలన సాగిస్తుందని , బీజేపీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతంగం కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించలేదని, కేవలం అచ్చా దిన్ విశ్వగురు ఆత్మనిర్భార్, భారత్ మేక్ ఇన్ ఇండియా అని మోసపూరిత నినాదాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తుందని, రైతులకు వ్యవసాయాన్ని పండగ చేస్తామని చెప్పి వ్యవసాయ రంగం మొత్తం సంక్షోభంలో కూరుకుపోయేటట్టు చేసినారని గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా పోతుందని మరోపక్క భారతదేశంలో సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా పెట్టుబడుదారులకు దోపిడీ దారులకు కట్టబెడుతున్నారని పౌర హక్కులకు భంగం వాటిలోతోందని మహిళల పైన దాడులు హత్యలు అత్యాచారాలు నానాటికి పెరిగిపోతున్నాయని నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని, స్వయం ప్రతిపత్తి సంస్థలను రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారని వీటి పరిరక్షణతో పాటు అసంఘటిత రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేసి కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామిరెడ్డి ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ. రాము మట్లాడుతూ భారత రాజ్యాంగ లౌకిక పరిరక్షణ కొరకు జరుగుతున్న ఫిబ్రవరి 16 సమ్మెను గట్టు మండలంలోని ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు గోపాల్ , బాలప్ప, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, రైతు సంఘం జిల్లా అద్యక్షులు ఆశప్ప,జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,ఇఫ్టు జిల్లా కార్యదర్శి నర్సింహ, అధ్యక్షులు కిరణ్, ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యాదగిరిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేనెల నుంచి రూ.500లకే సిలిండర్

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



క్రిష్ణా : వచ్చే నెల మార్చి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.500లకే గ్యాస్ సిలెండర్ అందిస్తుందని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో క్రిష్ణా మండలంలోని ఆయా గ్రామాల అర్హులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారకు సంబంధించిన 72 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని, అందులో భాగంగానే భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీ స్కీంలను అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందించే బాధ్యత మాపై ఉందని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని మీ అందరి ఆశీర్వాదం వల్ల మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిననాని ప్రజల సేవ చేయడానికి పాటుపడతానని వచ్చే నెల మార్చిలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 500లకే గ్యాస్ సిలెండర్ పంపిణీ చేస్తామని , ప్రతి గృహినికి ఇంటి ఖర్చులకు రూ.2500 లను మహిళా ఖాతాలలో వేస్తామని తెలిపారు. ముందు ముందు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఒక లక్షతోపాటు తులం బంగారం అమలు చేస్తామని, కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే గత సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని ఆరోపిస్తున్నారని అటువంటి వారి మాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్, అధ్యక్షులు రాజప్ప గౌడ, తాసిల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో యశోదమ్మ, ప్రభాకర్ రెడ్డి, వీరేంద్ర పాటిల్, మాస్టర్ సిద్దప్ప, శివరాజప్ప సౌకర్, ఆంజనేయులు గౌడ్, రవి గౌడ, శివకుమార్, సిద్దరాం, షేక్ సర్ఫరాజ్, సకీరప్ప, గౌరప్ప, రాకేష్, తమప్ప, కాంగ్రెస్ కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల అందజేత



ఊట్కూర్ : కల్యాణలక్ష్మీ షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మంగళవారం మక్తల్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నిలువురాళ్లు విద్యామాస పత్రిక ఆవిష్కరణ



క్రిష్ణా : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలకు నెల వారి విద్యా మాస పత్రికను నిలువురాళ్లు అనే శీర్షిక మాస పత్రికను మండల విద్యాధికారి వెంకటయ్య ఆవిష్కరించారు. మంగళవారం మండలంలోని ముడుమల్ చారిత్రిక నిలువురాళ్ల ప్రాంతంలో నిలువురాళ్లు అనే మొదటి శీర్షికను మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మండలంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన చారిత్రక నిలువురాళ్లు ఉండడం మన గర్వకారణమని , ఇందులో భాగంగానే జిల్లా విద్యాశాఖ ప్రతి పాఠశాలకు అందించే మాస పత్రిక విడుదల కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నిజాముద్దీన్, కాంప్లెక్స్ అధికారులు, శంకర్, సి నాగరాజ్, ఆయా పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు రామ్ రెడ్డి, డి శేఖర్, శ్రీనివాస్, సిద్ధప్ప, ఈరన్న, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎం ఆశా, అంగన్వాడీలకు శిక్షణ

నారాయణపేటటౌన్ : ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నరసింహ రావు సగరి ఆధ్వర్యంలో ఏఎస్ఎం, ఆశా ,అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డీ ఎం హెచ్ ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 12వ తేదీన నిలుపురుగుల దినోత్సవం సందర్భంగా చిన్న పిల్లలకు 2 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు 1/2 (సగం) ఆల్బెండజోల్ మాత్ర , 3 సంవత్సరాల నుంచి 19 సంవత్సరంలోపు పిల్లలకు 1(ఒకటి) మాత్ర చొప్పున అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలల్లో మా సిబ్బంది వేయడం జరుగుతుందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత విధి విధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం, ఆశలు, అంగన్వాడీ టీచర్లు ఆయలు తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ కళాశాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని వసతి సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం పేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా ఆస్పత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. నూతన జిల్లా ఆస్పత్రి భవనంలోని రెండో అంతస్తులో 50 మంది విద్యార్థులతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి ప్రారంభించేందుకు కావాల్సిన తరగతి గదులు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ , ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్ లను ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ కళాశాల నిర్వహణకు కావలసిన అడ్మిన్ బ్లాక్, అనాటమీ డిపార్ట్మెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్ట్, ల్యాబ్ లు, లెక్చరర్స్ హాల్స్, ప్రొఫెసర్స్ రూమ్స్, ట్యూటర్ రూమ్స్, డెమో రూమ్స్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధికారులతో మెడికల్ కళాశాల ఏర్పాటు, నిర్వహణ, వసతి సౌకర్యాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ డి.ఎం.ఈ (అకాడమిక్) శివ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాంకిషన్, టీఎంఐఎస్డిసి ఈ.ఈ. జైపాల్ రెడ్డి, డి .ఈ. కృష్ణమూర్తి, ఏ.ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

బాల్కసుమన్ దిష్టిబొమ్మ దహనం



ఊట్కూర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత్య వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్కాసుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ,ఊట్కూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగం, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి , రవికుమార్ , మల్లేపల్లి అశోక్ , వెంకటేష్ గౌడ్ , సాజిత్, సలీం, అంజాత్ , నాగేష్ గౌడ్, మహేష్, శివ , అంజప్ప, కేశవులుతోపాటు కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి వినతి..



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌పై కేసు నమోదు చేయాలని మక్తల్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ఎ.రవి కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డికి ఫిర్యాదు చేశారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ ఓ సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడాన్ని మఖ్తల్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని టౌన్ అధ్యక్షుడు రవికుమార్ పేర్కొన్నారు. బాల్కసుమన్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వల్లంపల్లి లక్ష్మణ్, వాకిటి శ్యామ్, బోయ వెంకటేష్, ఫయాజ్, అసముద్దీన్, అబ్దుల్ రెహమాన్, నాగేష్, రఘు, సురేందర్ గౌడ్, మంజూరు ఇలాహి కాంగ్రెస్ పార్టీ నాయకులు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

లారీ, బైక్ ఢీ ..

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



కోస్గి : వ్యక్తిగత పనుల కోసం వెళ్తున్న క్రమంలో లారీ, బైకును ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాల పాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు బాధితుల కథనం మేరకు .. భక్తిమల్ల గ్రామానికి చెందిన అంజలయ్య, ఇటుక బట్టీల దగ్గర పనిచేస్తున్న భాద్యనాయక్ ఇరువురు ద్విచక్ర వాహనంపై ఇటుక బట్టీల దగ్గరకు వెళుతుండగా కోస్గి నుంచి మద్దూరు వెళ్తున్న లారీ భక్తి మల్ల గ్రామ శివారులో బైకును బలంగా ఢీ కొట్టింది. బద్య నాయక్ అక్కడికక్కడే మృతిచెందగా అంజలయ్యను కోస్గిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మృతుని భార్య దస్లీ బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

ధన్వాడ : విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తెల్లవారుజామున 3 గంటల సమయంలో పొలం దగ్గర పశువులు ఒకదానికి ఒకటి పోట్లాడుతూ తలుగు తెంపుకొని మొక్కజొన్న పొలానికి దగ్గరున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఎద్దులపై ఆధారపడి జీవిస్తున్న తెలుగు ఆంజనేయులు ప్రతినిత్యం వ్యవసాయ పొలంలో పనిచేస్తూ జీవనం గడిపేదని తెలిపారు. ఈ ఎద్దు విలువ దాదాపు రూ.60 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.



విద్యార్థులు లక్ష్యంపై దృష్టి సారించాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ : విద్యార్థులు చదువుతున్న వయసులో జీవిత లక్ష్యంపై దృష్టి సారించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికా ప్రకారం ఒక గోల్ ఏర్పాటు చేసుకొని, అందుకు అనుగుణంగా చదువుతూ ముందుకు వెళ్లాలన్నారు. జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్నో కష్టాలు వస్తూ ఉంటాయని వాటిని లెక్కచేయకుండా మన లక్ష్యంపై దృష్టి సారించి విజయం సాధించాలన్నారు. జిల్లాలో ప్రతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి స్కూలు కళాశాలలో ఫిర్యాదుల బాక్స్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఎలాంటి ఫిర్యాదులు ఉన్న ఆ బాక్స్ లో వేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచి అట్టి ఫిర్యాదులపై విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు కళాశాలకు వచ్చిపోయే సమయంలో ఆకతాయిలు వేధిస్తే వెంటనే 100 డయల్ కు లేదా జిల్లా షి టీమ్ నంబర్ 8712670398 సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, వారి పై ఎంక్వయిరీ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు యూనిఫామ్ లేని పోలీసే అని గుర్తించు కోవాలని అన్నారు. ప్రజలు, మహిళలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో మఫ్టీలో షి టీమ్ పోలీసులు తిరుగుతూ మహిళలకు అఘాత్యాలు జరగకుండా చూస్తుంటారని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు ఆన్లైన్ మోసాలు, బ్యాంకు సేవల మోసాలు, లోన్స్ అప్స్, వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, ఫేక్ విడియో కాల్స్ మొదలగు వాటి పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో గుర్తు తెలియని వారితో చాటింగ్ చేయవద్దని ఇతరులు పెట్టే మెసేజ్లకు స్పందించవద్దని సూచించారు. ఆన్లైన్ వేధింపులు బ్లాక్మెయిల్ చేయడం వంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలాగే సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపి తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండ కెరీర్ పై దృష్టి సారించాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని ముఖ్యంగా విద్యార్థులు బైక్స్ నడిపే సమయంలో హెల్మెంట్ ధరించాలని, రాష్ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కే. సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి. రంగారెడ్డి, నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ కళాబృందం సురేందర్, శేఖర్, లింగన్న, కళ్యాణి, షీ టీం పోలీసులు శ్రీదేవి , బల్ రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగర్‌దొడ్డిలో సందరాళ్లు, కబడ్డీ పోటీలు



ధరూర్ : మండలంలోని నాగర్ దొడ్డి గ్రామంలో మంగళవారం ఉర్సు సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ,పాగుంట ఆలయ చైర్మన్ నాగర్ దొడ్డి కె.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సంద రాళ్లు, కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామీణ స్థాయిలో ఒకప్పుడు సందరాళ్ల పోటీలు అంటే బలాఢ్యులకు గొప్ప పేరు గాంచెవిధంగా ఉండేవని అన్నారు.ప్రస్తుత టెక్నాలజీ యుగంలో అలాంటి ఆటలు అంతరించిపోకుండా కాపాడుకోవాలనే ఉద్దేశంతో గ్రామంలో ఉర్సు సందర్భంగా సంధారాళ్ల పోటీలు,కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో అత్యంత ప్రాధాన్యత ఆటలుగా గుర్తింపుపొందిన ఆట కబడ్డీ పోటీలు అని అన్నారు.గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కబడ్డీ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఎనలేని గుర్తింపు తీసుకొచ్చిందని అన్నారు. ధరూర్ మండలం అంటేనే కబడ్డీ ఆటలకు గొప్ప పేరు అని అన్నారు. ఆటలలో పాల్గొనే క్రీడాకారులకు గెలుపు, ఓటమీలు సహజమేనన్నారు. ఆటలు క్రీడాకారులకు శారీరకంగా మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. సంధారాళ్ల పోటీలలో భాగంగా దాత కె.వెంకట్రామిరెడ్డి ఈ క్రింది విధంగా నగదు పారితోషకాన్ని ప్రకటించి అందజేశారు. మొదటి బహుమతి సత్యన్న రూ.6000 వేలు,రెండవ బహుమతి ఆనంద్ రూ. 4016,మూడవ బహుమతి బి.మోహన్ రూ,3016,నాల్గవ బహుమతి సి.మల్లేష్ రూ 2016లను అందజేశారు. కబడ్డీ పోటీలలో గెలుపొందే క్రీడాకారులకు మొదటి బహుమతిగా దాత కె.వెంకట్రామిరెడ్డి మొదటి బహుమతి రూ,5016,రెండవ బహుమతి రూ,3016,మూడవ బహుమతి 2016 రూపాయల నగదు పారితోషకాన్ని పాగుంట ఆలయ చైర్మన్ కె.వెంకట్రామిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్థులు కె.వెంకట్రామిరెడ్డి ని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భీమ్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ ఉసేనమ్మ,ఎంపీటీసీ తిప్పమ్మ, వారి మనుమడు నర్సింహులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.